TIMES OF VARTHA (07-05-2025)MADKAA_times of varha main (13-2).qxd 5/8/2025 6:42 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ గురువారం, 08 - మే - 2025 సంపుటి : 16 సంచిక : 276 పేజీలు 08 వెల : 6/-


కూరగాయలు పండించే

# రైతులకే చోటు లేని రైతు బజార్

- దళారులు నిర్ణయించే రేట్లకే కూరగాయలు విక్రయించాలని రైతు బజార్ ఇంచార్జ్ అధికారిపై ఒత్తిళ్లు
- బోయినపల్లి రైతు బజార్ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ నిర్ణయించిన ధరలకే విక్రయాలు జరపాల్సిందేనని రైతు బజార్ అధికారి స్పష్టీకరణ.
- వరి ధాన్యాన్ని పండించే రైతులు ఎవరు..?
- ఆకుకూరలు కూరగాయలు పండించే రైతులను సంబంధిత శాఖల అధికారులతో విచారణ జరపాలని డిమాండ్
- వ్యవసాయ పాస్ బుక్‌లతో దుకాణాలను పొందిన వారిని గుర్తించి విచారణ జరపాలి
- భువనగిరి రైతు బజార్‌ను బంద్ చేయించిన దళారులను గుర్తించి చట్టపర చర్యలు చేపట్టాలి?
- హైదరాబాద్ నుండి నాసిరకం కూరగాయలను దిగుమతి హెూల్ సేల్ దళారులను గుర్తించి చర్యలు చేపట్టాలి?

### హెూల్ సేల్ దళారీల కనుసన్నలలో దగాకు గురవుతున్న కూరగాయలు పండించే అన్నదాతలు








టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఒకవైపు మండుటెండలు, మరోవైపు ఈదురు గాలులు వడగండ్లతో కురుస్తున్న ఆకాల వర్షాలకు కూరగాయలు ఆకుకూరలు పండించే రైతులు నష్టాలకు గురవుతున్నారు. ఆకుకూరలు, కూరగాయలు పండించే అన్నదాతలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్ లలో విక్రయించుకోకుండా వరి ధాన్యం పండించే రైతు పాసుబుక్కులతో దుకాణాల పొంది హెూల్ సేల్ కూరగాయలు దిగుమతి చేసే మధ్య దళారులతో కుమ్మక్కై క్రయ విక్రాయాలు జరుపుతు వినియోగదారులకు నిండా మోసం చేస్తున్నారన్న ఆరోపణలు కోక కోలాలు. గతంలో భవానీ రైతు బజార్ ఇంచార్జ్ సాయి, హైదరాబాద్ నుండికూరగాయలు తెచ్చే వ్యాపారస్తులతో కుమ్మక్కై ప్రభుత్వం నిర్ణయించిన రిటైల్ ధరల కన్నా ఎక్కువ ధరలను ధరల పట్టికపై నమోదు చేసి డబ్బు దండు కుంటుంన్నారన్న ఆరోపణలు కార్యాలయంలోని డిఎం, ఇతర అధికారులపై రావడంతో విచారణ జరిపిన అధికారులు వారి పంపకాలపై నజరేసి అవినీతికి పాల్పడే వారిని తొలగించడం జరిగిన విషయం తెలిసిందే. పంపకాలకు పాల్పడుతూ వినియోగదారులకు మోసం చేస్తున్న సాయి,వెంకటేష్ లను తీసేసిన జిల్లా కలెక్టర్ వారి స్థానంలో నిజాయితీతో పనిచేసే ఎస్టేట్ అధికారిని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ ఈ విషయం మింగుడు పడని హెూల్ సేల్ కూరగాయల వ్యాపారస్తులు, రైతు బజార్లో అధికారం చేలాఇస్తున్న మధ్యదళారులు ముక్కు అయి ఎటువంటి హెచ్చరికలను జారీ చేయకుండా అకస్మాత్తుగా తమకు లభాలు రావడం లేదని భువనగిరి రైతు బజార్ ను బంద్ చేయించడం తో కూరగాయలు కొనుగోలు కోసం వచ్చే వినియోగదారులు ఇబ్బందులకు గురయ్యారు. వాస్తవంగా రైతు బజార్లలో రైతులు పండించిన కూరగాయలు, ఆకుకూరలను వినియోగదారులకు నేరుగా విక్రయించుకునేందుకు 1999లో అప్పటి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్లను నెలకొల్పింది. అంతేగాక ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్లలో మధ్య దళారులు, ఇతర ఇతర ప్రాంతాల నుండి కూరగాయలను దిగుమతి చేస్తున్న హెూల్సేల్ వ్యాపారుల జోక్యం లేకుండా నేరుగా వారి పంటలను వినియోగ దారులకు విక్రయించుకునేందుకు విసలు బాటను నాటి ప్రభుత్వం కల్పించింది. అంతేగాక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు అండగా ఉంటూ కూరగాయలు, ఆకు కూరలు పండిస్తున్న అన్నదాతలు, వినియోగదారులు మధ్య దళాలురుల చేతుల్లో దోపిడీకి గురికాకుండా అన్నదాతలు తమ పొలాలలో పండిం చిన పంటలను స్వయంగా విక్రయించుకొని లాభాలు పొందేందుకు సహకారిగా మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ శాఖ, ఆర్టికల్ శాఖ అధికారులు అండగా ఉంటారని ప్రభుత్వం ప్రకటించే విషయం తెలిసిందే. అయితే దశాబ్దాల తరబడి హైదరాబాద్ లోని వివిధ మార్కెట్ల నుండి మధ్య దళారులు రెండవ రకం (నాసిరకం) కూరగాయలను తక్కువ ధరలకు కొనుక్కొని భువనగిరి రైతు బజార్‌లోని మధ్య దళారులతో కుముక్కై అక్రమ ల ద్వారా దుకాణాలు పొందిన రిటేల్ వ్యాపారాస్తులకు విక్రయిస్తూ లాభాలను గడిస్తున్నారు. తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతు రైతు బజార్లలో హెూల్సేల్, రిటైల్ కూరగాయల ధరలను నిర్ణయించి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రైతుబజార్ ఎస్టేట్ అధికారులకు ప్రతిరోజు పంపుతుంటారు.

మిగతా 7లో..

# ఉగ్రవాదాన్ని సహించేది లేదు




### క్యాబినెట్ భేటీలో మోదీ ఉద్ఘాటన

న్యూఢిల్లీ : ఉగ్రవాదాన్ని సహించేది లేదని ప్రధాని మోదీ మరోసారి నొక్కి చెప్పారు. ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా ఉపేక్షించకూడదని వ్యాఖ్యానించారు. బుధవారం జరిగిన కేంద్ర మంత్రి వర్గ సమావేశంలో మాట్లాడుతూ.. 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతం చేసిన భద్రతా దళాలపై మోదీ ప్రశంసలు గుప్పించారు. భేటీలో తొలుత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ 'ఆపరేషన్ సిందూర్' జరిగిన తీరును మంత్రులకు వివరించారు. మంత్రులు బల్లపై చరుస్తూ తమ అభినందనలు తెలిపారు. ఇక ఆపరేషన్ సిందూర్ అనంతర పరిణామాల జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డొభాల్‌తో మోదీ ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. మరోవైపు 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో ప్రధాని మోదీ యూరప్ పర్యటన రద్దయింది. ఈనెల మధ్యలో క్రొయేషియా, నార్వే, నెదర్లాండ్స్ దేశాల్లో మోదీ పర్యటించాల్సి ఉంది.

# ఉగ్రస్థావరాలపై భారత్ దాడులు

### 25 నిమిషాలు.. 24 మిస్సైల్ దాడులు.. తొమ్మిది టార్గెట్లు..




న్యూఢిల్లీ : గత నెల 22న జమ్ము కశ్మీర్‌లోని పెహల్‌గామ్‌లోగల మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన విషయం తెలిసిందే. పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రమూక కాల్పులకు తెగబడింది. మతం అడిగి మరీ 26 మంది పురుషులను పొట్టన పెట్టుకుంది. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగా ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి. ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలంటూ డిమాండ్లు వెల్లువెత్తాయి. దీంతో తాజాగా పాక్‌పై భారత్ ప్రతీకార దాడి చేసింది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ విరుచుకు పడింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో మెరుపుదాడి చేసింది. మొత్తం 9 టెర్రర్ కేంద్రాలను ఇండియా టార్గెట్ చేసింది. కేవలం 25 నిమిషాల్లోనే ఆ ఉగ్రస్థావరాలపై 24 మిస్సైళ్లతో మెరుపు దాడి చేసి పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేసేసింది. తొమ్మిది ఉగ్రస్థావరాలను శాటిలైట్ ఫోటోలు, విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఖచ్చిత త్వంతో లక్ష్యాలను ఎంపిక చేసి దాడులు చేసినట్లు భారత త్రివిధ వెల్లడించాయి. కాగా, పహల్గామ్ ఉగ్రదాడికి భారత ఆర్మీ.. దాడులు చేసి ప్రతీకారం తీర్చుకోవడంతో దేశ వ్యాప్తం గా భారతీయులు ఆనందం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. రాజకీయ నాయకులు, సినీ, క్రీడా ప్రముఖులు భారత ఆర్మీకి సపోర్ట్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. మరోవైపు, ఈ దాడులపై స్పందించిన పాక్.. సమయం చూసి భారత్ పై ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించింది.

## అత్యవసర సర్వీసుల సిబ్బంది సెలవులు రద్దు

- రాష్ట్రంలో పూర్తి అప్రమత్తత
- ఐటీ, రక్షణ సంస్థల వద్ద భద్రత కట్టుదిట్టం
- అత్యవసర మందులు అందుబాటులో ఉండాలి
- నేడు కొవ్వొత్తుల ర్యాలీ: సీఎం రేవంత్‌రెడ్డి



6లో..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో అత్యవసర సర్వీసుల సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంత్రులు, అధికారులు, ఉద్యోగులు అందరూ అందుబాటులో ఉండాలన్నారు. భారతీయులంతా ఆర్మీకి బాసటగా నిలవాలని కోరారు.

## సరిహద్దుల్లో పాక్ కాల్పులు..

- 15మంది మృతి..43మందికి గాయాలు
- మృతుల్లో నలుగురు,చిన్నారులు పూంఛ్,
- తంగ్దర్ సెక్టార్‌లలో తెగబడిన పాక్ సైన్యం



న్యూఢిల్లీ: సరిహద్దు రేఖ వెంబడి పాకిస్తాన్ కాల్పులకు తెగపడింది. కాల్పులలో నలుగురు పిల్లలతో సహా 15 మంది మరణించారు. పాక్ రేంజర్లు విపరీతంగా జరిపిన కాల్పుల్లో సరిహద్దు గ్రామాల ఇళ్లలోకి తూటాలు దూసుకువచ్చాయి. కశ్మీర్ లోని యూరి, తంగ్ ధర్ సెక్టార్ లలో పాక్ ఫిరంగి కాల్పులకు తెగపడింది. జమ్మూ లోని పూంచ్ లోనూ పెద్దఎత్తున కాల్పులు జరిగాయి. 1971 భారత - పాక్ యుద్ధం తర్వాత మొదటి సారిగా గ్రామాలలోని ఇళ్లు ప్రభుత్వ భవనాలపై పాక్ ఫిరంగి గుండ్లు పడ్డాయని స్థానికులు చెబుతున్నారు.

## ఉగ్రవాదం అంతం కావాల్సిందే

- ఉగ్రవాదం, ఉన్మాదం ఏ రూపంలో ఉన్నా
- భారత సైనిక పాటవానికి భారతీయుడిగా గర్విస్తున్నా
- బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భారత సైన్యం ప్రదర్శించిన పాటవానికి ఒక భారతీయుడిగా గర్వపడుతున్నానని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలిపారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏరూపంలో ఉన్నా, ఏ దేశంలో ఉన్నా, ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదని పేర్కొన్నారు. 'ఉగ్రవాదం అంతం కావాల్సిందే. ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత వీరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా ఉండి దేశరక్షణలో ఎవరికీ తీసిపోమన్నట్టుగా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను' అని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
08-05-2025


## ధాన్యం కొనుగోళ్లు,కేంద్రాల నిర్వహణ, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు, జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి, సంబంధిత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, కేంద్రాల నిర్వహణ, రవాణా తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ ప్రాథమిక సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్ తదితర శాఖల ద్వారా నిర్వహించబడే ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో ప్రభుత్వ నాంస్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలు రైతుల ఖాతా వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్యం అన్ని కేంద్రాలలో టార్పాలిన్స్ , అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు, డిమాండ్ కు అనుకూలంగా లారీలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు,ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బంది, కాంట్రాక్టర్స్ లపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు,అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో కేంద్రాల నిర్వహణ చేయాలని ఆదేశించారు, ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డివిహెచ్ఓ మరియన్న , తదితరులు పాల్గొన్నారు.

## మిల్లుల వద్ద ధాన్యం దిగుమతిలో జాప్యానికి తావులేకుండా చర్యలు

- ధాన్యం నిల్వల కోసం అదనపు గోడౌన్లు గుర్తించాలి
- కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్
- రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశం





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకోవడంలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటవెంటనే నిర్దేశిత మిల్లులకు తరలించడంతో పాటు, తక్షణమే మిల్లుల వద్ద అన్ లోడింగ్ జరిగేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఆర్మూర్ మండలం పెర్కిట్ శివారులో మెప్మా ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు, బాల్కొండ మండల కేంద్రంలో, మోపాల్ మండలం వెంచిర్యాలలో పీఏసీఎస్, ఐకేపీ మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతులను పలుకరించి, ధాన్యం అమ్మకం విషయంలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. కేంద్రాలకు ఎప్పుడు ధాన్యం తీసుకువచ్చారు, ఎన్ని రోజులకు తూకం జరిగింది, కేంద్రాల నిర్వాహకులు సహకరిస్తున్నారా, సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాల రికార్డులను పరిశీలించారు. అకాల వర్షాలు కురుస్తున్నందున రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలతో కూడిన వాహనాలు ఎక్కువ సమయం పాటు నిలిచి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకుని నిలువ చేసుకునేందుకు వీలుగా అందుబాటులో ఉన్న గోడౌన్లను గుర్తించాలని, హమాలీలు, లారీల కొరత నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసి పోకుండా సరిపడా సంఖ్యలో టార్పాలిన్లు సమకూర్చుకోవాలని అన్నారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 7 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు. ఇంకనూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తున్నందున కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా జాప్యం జరుగకుండా చూడాలన్నారు. రైతులు ఇబ్బందులకు గురికాకూడదని, నిర్ణీత గడువు లోపు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా ఈసారి పెద్ద మొత్తంలో ధాన్యం దిగుమతులు కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున వెంటవెంట ధాన్యం సేకరణ జరుపుతూ మిల్లుల వద్ద అన్ లోడింగ్ లో జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఐకేపీ డీపీఎం సాయిలు, స్థానిక అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

## సంకల్ప స్వచ్ఛంద సంస్థ చిరు సత్కారం.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ప్రపంచ తలసేమియా దినోత్సవ సందర్భంగా ఐఎంఏ ఫంక్షన్ హాల్ ఖమ్మం నందు నిర్వహించిన వేడుకల్లో భాగంగా అందరి సహకారంతో గత 2017 నుండి ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలను గుర్తింపు గా సంకల్ప స్వచ్ఛంద సంస్థ వారు చిరు సత్కారంగా చేయడం జరిగింది.


## విజయవంతమైన శారీరక దివ్యాంగ బాలబాలికల ఫిజియోథెరపీ ఉచిత వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఖమ్మం జిల్లా దివ్యాంగ చిన్నారుల మిళిత విద్య సమన్వయకర్త యలగందుల రాజశేఖర్ మరియు చింతకాని మండల విద్యాశాఖ అధికారి సలాది రామారావు ఆదేశాల మేరకు ఈ వేసవి కాలంలో కూడా ఫిజియోథెరపీ వైద్య శిబిరాన్ని చింతకాని మండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల వివిధ రకముల శారీరక వై కల్యములు, పాక్షిక పక్షవాతం (సెరిబ్రల్ పాల్సి) వంటి సమస్యలతో బాధపడుతున్న చిన్నారులక చింతకాని మండల ము లోఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. దీనికి గాను చింతకాని మండల పరిధిలోని వివిధ గ్రామముల నుండి వివిధ రకములైన శారీరక వైకల్యములు, పాక్షిక పక్షవాతం, నడవడంలోనూ నిలబడడంలోనూ, కూర్చోవడం లోను, ఇటువంటి వివిధ రకములైన సమస్యలతో బాధపడుతున్నబాలబాలికలు వారి తల్లిదండ్రులతో హాజరయ్యారు. కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ జి వసంత, చింతకాని మండల,భవితా కేంద్రం లచ్చగూడెం నిర్వాహకులు క వి కొండల శ్రీనివాసకృష్ణారావు ఐఆర్పి, భూక్యాదస్లి ఐఆర్పి , పాల్గొన్నారు. వేసవికాలంలో కూడా దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించడం పట్ల దివ్యాంగ తల్లిదండ్రులు అధికారులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడే చింతకాని రైతు వేదిక నందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

గురువారం రోజున చింతకాని రైతు వేదిక నందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించబడుతుంది కృషి విజ్ఞాన కేంద్రం వైరా నుండి శాస్త్రవేత్తలు రావడం జరుగుతుంది.కావున మండలంలోని రైతు సోదరులు అందరూ కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరని చింతకాని మండల వ్యవసాయ అధికారి మానస తెలిపారు.

## కల్తీ కల్లు ఆపై అవయవాలకు చిల్లు.. కల్తీ కళ్ళు పై అవగాహన..





- మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...
- నార్కోటిక్స్ ఏసీపీ సుబ్బారామిరెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నార్కోటిక్స్ బ్యూరో ఏసీపీ సుబ్బా రామిరెడ్డి సూచించారు. బుధవారం బోధన్ పట్టణంలోని తట్టికోట్, బెల్లాల్, శక్కర్ నగర్ లలో కల్తీ కల్లు, మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కోటిక్స్ ఏసిపి సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు కల్తీ కల్లు సేవించవద్దని, డ్రగ్స్ వాడొద్దని ప్రజలు తమ ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు.కల్తీ కల్లులో అల్ఫోజంను మోతాదుకు మించి కలపడంతో సేవించిన వారిలో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. మత్తు పదార్థాలు తీసుకున్న వారిలో మెదడుపై ప్రభావం చూపడంతో మతిస్థిమితం వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ కల్తీ కళ్ళు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ముందుగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి కొత్త బస్ స్టాండ్ చేరుకుని తిరిగి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్ల కార్డులు చేత పట్టుకుని ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకటనారాయణ, ఎక్సయిజ్ సీఐ భాస్కర్, డా. జవేరియా, ఐసీడీఎస్ ఆసియా బేగం, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## 'ఆహారపు అలవాటే ప్రధాన సూత్రం'

- ఈ పద్ధతి ఇంటి నుంచే అలవర్చుకోవాలి
- సమాజ స్పృహ తో పాటు క్రమశిక్షణ టైక్వాండో తో వస్తుంది
- టైక్వాండో ఫైటింగ్ కాదు.. ప్రేమానురాగాలు, బాధ్యతను నేర్పుతుంది
- టైక్వాండో డోజో అకాడమీ ప్రారంభోత్సవంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఎంతటి ప్రతిభా నైపుణ్యతలు ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరిలో ఆహారపు అలవాట్లు మన సంపూర్ణ ఆరోగ్యానికి ప్రధాన సూత్రమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక నగర్ లో గల బసవ గార్డెన్ లో జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తైక్వాండో డోజో అకాడమీ ప్రారంభోత్సవానికి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ టైక్వాండో ఒక కళ అని గుర్తు చేశారు. సాధారణంగా కొట్టుకోవడం వేరు అయినప్పటికీ టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ ద్వారా మన ఎనర్జీని ఏ విధంగా మల్చుకోవాలి, దానిని ఏ విధంగా వినియోగించుకోగలుగుతాము అనే అంశాలను నేర్పిస్తుందన్నారు. ఎక్కడైనా గొడవలు జరిగితే కొట్టుకునే సందర్భంలో పోలీసులు అడ్డుకోవడం, అభ్యంతరాలు వంటివి ఉ ంటాయన్నారు. కానీ టైక్వాండో మార్షల్ ఆర్ట్ ద్వారా ఒక పద్ధతి, ప్రణాళికతో సమ్మిళితమై ఉ ంటుందన్నారు. అదేవిధంగా టైక్వాండో ఆత్మ రక్షణ కోసమే అయినప్పటికీ మన శక్తి సామర్థ్యాలను ఏ విధంగా వినియోగించుకోగలుగుతాం అనేది టైక్వాండో ప్రామాణికంగా నేర్పిస్తుందన్నారు. ఎంతటి ప్రతిభా నైపుణ్యతలు ఉన్నప్పటికీ మనం తీసుకునే ఆహారం సరైనదిగా ఉ ండాలని సూచించారు. నేటి రోజుల్లో ఫాస్ట్ ఫుడ్, ఐస్ క్రీమ్, చాక్లెట్లు వంటి తినే పదార్థాలు చిన్న పిల్లలను ఎక్కువగా ప్రభావితం చేస్తుందని, అలాంటి అలవాట్లను మానుకొని సరైన పౌష్టికాహారం పై శ్రద్ధ చూపాలన్నారు. చిన్ననాటి రోజుల్లో అందరూ ఇలాంటి వాటిపై ఆసక్తిని కనపరుస్తున్నప్పటికీ మారుతున్న ఆరోగ్య ప్రమాణాల దృష్ట్యా మన ఆరోగ్యానికి హాని కలిగించే ఆహారానికి దూరంగా ఉండటమే ఉత్తమం అన్నారు. ఈ సంస్కృతి తల్లిదండ్రులుగా తమ ఇంటి నుంచే నేర్పించడం ప్రధాన కర్తవ్యం అన్నారు. మనం బిర్యానీలు భుజించి పిల్లలను అది సరికాదు అనడం సమంజసం కాదన్నారు. మన ఆరోగ్యాన్ని పదిలపరుచుకోవడం ఆహారపు అలవాట్లపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఇకపోతే పోలీసు శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలను అనుసరించాలని ఎన్నో ధనులతో కూడిన అవగాహనలు కల్పిస్తున్నప్పటికీ ఎంతోమంది వాటిని పాటించకపోవడం బాధాకరమన్నారు. జరిమానాలు విధిస్తారని తెలిసినప్పటికీ హెల్మెట్ ధరించకపోవడం వంటివి మన ప్రాణానికి ముప్పు తెచ్చే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఈ ఏడాది కాలంలో సుమారు 300 మంది పలు సందర్భాల్లో సంభవించిన ప్రమాదాల్లో హెల్మెట్ లేక చనిపోయిన వారున్నారన్నారు. అలాంటి వాటి బారిన పడకుండా బాధ్యత రహితంగా వ్యవహరించకుండా ఉండేందుకు టైక్వాండో బాధ్యత, పద్ధతిని, క్రమశిక్షణను నేర్పిస్తుందని తెలిపారు. టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ ఫైటింగ్ కాదు అని తెలుపుతూ టైక్వాండో ద్వారా ప్రేమానురాగాలు, బాధ్యతలను పెంచుతుందన్నారు. కాలేజీలో చదువుకునే రోజుల్లో తాను సైతం బాక్సర్ గా పోటీపడిన ప్రత్యర్థులతో తలపడినప్పటికీ ఆ తర్వాత అందరం మంచి స్నేహితులమని గుర్తు చేశారు. అలాంటి పద్ధతులను టైక్వాండో నేర్పిస్తుందన్నారు. ఇదిలా ఉండగా మనకు మెదడుకు కావలసిన ఆక్సిజన్ రక్తం అందిస్తున్నప్పటికీ ఏదైనా ఫిజికల్ యాక్టివిటీ ద్వారా మరింత అధిక మోతాదులో అంతుందన్నారు. అందుకే నిరంతర ప్రక్రియగా ఫిజికల్ యాక్టివిటీ చాలా అవసరమని సూచించారు. ఇందులో భాగంగా తమ పిల్లలను టైక్వాండోలో చేర్పించిన తల్లిదండ్రులను అభినందిస్తూ ఈ అకాడమీని నిర్వహిస్తూ ఎంతోమంది చిన్నారులను టైక్వాండోలో తీర్చిదిద్దుతున్న మనోజ్ ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి సమాజాన్ని చైతన్య పరచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ముందుగా జ్యోతి ప్రకాశనం చేసి, రిబ్బన్ కట్ చేసి అకాడమీని ప్రారంభించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అమెజాన్ టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కోచ్ కంచిపురం మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టైక్వాండో అకాడమీ చైర్మన్ బస్వాపురం లక్ష్మీ నరసయ్య, అసోసియేషన్ అధ్యక్షుడు బాజిరెడ్డి జగన్మోహన్, డాక్టర్ ప్రతిమ రాజ్, డాక్టర్ ఆకుల విశాల్, గజవాడ నరేందర్ గుప్తా, రాజమణి, జెసిఐ అల్యూమిని జోన్ వైస్ చైర్మన్ జిలకర విజయనంద్, జైపాల్, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
08-05-2025



# మాదక ద్రవ్యాలు,కల్తీ కల్లు సేవిస్తే జీవితాలే నాశనం..

## నార్కోటిక్ బ్యూరో సీఐ రమేష్ రెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



యువత, ప్రజలు మాదక ద్రవ్యాలు,కల్తీ కల్లు సేవిస్తే జీవితాలే నాశనమావుతాయని యాంటీ డ్రగ్స్ నార్కోటిక్ బ్యూరో సీఐ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంతో పాటు మంగళ్ళహాడ్,కుర్నాపల్లి, జాన్కంపేట గ్రామాల్లో తెలంగాణా యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో ప్రజలకు కల్తీ కల్లు, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల నిర్మూలనపై తెలంగాణ యాంటి నార్కోటిక్స్ మరియు పోలీసు,వైద్య శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తుందన్నారు. నేటి కాలం లో ప్రజలను యువతను పట్టి పీడిస్తున్న భూతం మాదక ద్రవ్యాలు,కల్తీ కల్లు అని అన్నారు. కల్తీ కల్లు వల్ల జరిగే నష్టాలు అవగాహన కల్పించడం జరిగిందని యాంటీ డ్రగ్స్ నార్కోటిక్ బ్యూరో సీఐ రమేష్ రెడ్డి, ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి అన్నారు. కల్తీకల్లు, మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల ఎంతో మంది ఆనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని లక్షల రూపాయలు ఆసుపత్రుల పాలు చేసి కుటుంబాలను రోడ్డు పాలు చేస్తు న్నారని వాటిని అరికట్టేందుకు ప్రభుత్వం అవగాహన కార్య క్రమాలు ఏర్పాటు చెయ్యడం జరుగుతుం దన్నారు. ప్రస్తుత కాలంలో యువత గంజాయి,మత్తు పదార్థాలు సేవిం చి జీవి తాన్ని నాశనం చేసుకుంటున్నారని ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన సేవించిన 1908 లేదా 100 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.మాదక ద్రవ్యాలు అమ్మిన వారితో పాటు సేవించిన వారిపై సైతం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో యువత ప్రత్యే క దృష్టి సారించి అలాంటి అలవాట్లు ఉ న్నవారికి అవగాహన కల్పించాలన్నారు. యువతకు ఆట వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వినీత్ రెడ్డి, పంచా యితీ కార్యదర్శులు, సొసైటీ చైర్మన్లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రెస్ కోడ్‌కు రూ.12,500 చెల్లింపు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



బొగ్గు గని కార్మికుల డ్రెస్ కోడ్ కొరకు ప్రతి సంవత్సరం రూ.12, 500లు చెల్లించేందుకు కోలిండియా యాజమాన్యం ఆమోదించిందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. మంగళవారం నిర్వహించిన అపెక్స్ జెసిసి సమావేశానికి సిఐఎల్ చైర్మన్ పిఎం ప్రసాద్ అధ్యక్షత వహించగా, ఈ సమావేశంలో జాతీయ కార్మిక సంఘాలైన బిఎంఎస్, సిఐటియు, ఏఐటియుసి, హెచ్ఎంఎస్ ప్రతినిధులు పాల్గొనగా, బిఎంఎస్ నుండి బిఎంఎస్ జాతీయ నాయకుడు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి హాజరయ్యారని తెలిపారు. అపెక్స్ కమిటీ సమావేశంలో ప్రతి సంవత్సరం ప్రతి కార్మికునికి మూడు డ్రెస్సులు అందజేయడానికి 12,500 చెల్లించేందుకు కోలిండియా యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. అపెక్స్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని సింగరేణిలో సైతం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని





చింతకాని మండల పరిధిలోని చింతకాని పొద్దుటూరు మార్గం మధ్యలో బైకు బొలెరో ఢీకొని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణి స్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు. 108 ద్వారా ఆసుపత్రికి తరలింపు.చింతకాని పొద్దుటూరు రోడ్డు మార్గం మధ్యలో జరిగిన ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి. మృతుడిది గోపాలపురం.

# ఆపరేషన్ సింధూర్‌కు మద్దతు..

- పైల్గాం మృతులకు నివాళి
- ఉమ్మడి జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ఉమ్మడి జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యం "ఆపరేషన్ సింధూర్" పేరుతో పాకిస్థాన్ పై దాడి చేసి పహెల్గాం దుర్ఘటనకు ప్రతీకారం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం, భారత సైన్యానికి తమ పూర్తి మద్దతు తెలుపుతూ పరెల్గాం మృతులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఆపరేషన్ సింధూర్" పేరుతో మన భారతదేశ ఆర్మీ పాకిస్తాన్ పై మెరుపు దాడి చేయడం హర్షణీయం అని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో పాకిస్తాన్ కు తగిన బుద్ధి తెలపాలన్నారు. భవిష్యత్తులో భారతదేశం వైపు చూడాలంటే ఉగ్రవాదులు భయపడిపోవాలన్నారు. కాశ్మీర్లో జరిగిన పహెల్గాం దాడిలో మృతి చెందిన 26 మందికి సంతాపం తెలియజేస్తూ అదేవిధంగా పాకిస్తాన్ కు మన కేంద్ర ప్రభుత్వం భారత దేశ ఆర్మీ ద్వారా తగిన బుద్ధి చెప్పడం సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టి యు పి సి ఎం ఎ అధ్యక్షుడు హరిప్రసాద్, సంజీవ్, నరాల సుధాకర్, అరుణ్, గురువేందర్, దత్తు, నవీన్, శ్రీనివాస్ రాజు, అతీఖ్, విజయ్, గంగాధర్, నరేందర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 2వ రోజు కొనసాగుచున్న విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవాలు..



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన శివాల యంలో శ్రీ గణపతి,అన్నపూర్ణ సమేత, శివ లింగ, నంది, నాగదేవత విగ్రహ ప్రతిష్ఠాపన, మహోత్సవాలు రెండవరోజు కొనగాచున్నాయి. సందర్భంగా పండితు లు బుధవారం ఉదయం 7. 10లకు గణపతి, నవగ్ర హ స్థాపిత దేవతా హవనములు, ధాన్యాదివాస హరతి, సాయంత్రం 5.00 గంటలకు మూల మంత్ర హవనము లు, మహాస్నాపనము, పల పుష్ప శయ్యాది వాసము, రాజోపచారము హరతి, తీర్థప్రసాద వితరణ.ఈ కార్యక్రమాలాన్ని శ్రీ నరసింహుల సురేష్ శాస్త్రి పంతులు బృందం, జంగం మహాదేవ్ స్వామి, శివశ్రీ యోగేష్ స్వామి, శివస్వామి, వికాస్ స్వామి, పృధ్విస్వామి వేద మంత్రోత్సలతో నిర్వహించారు. కార్యక్రమంలో మహేశ్వరీకమిటి సభ్యులు, మహిళలు, యువతి యువకులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవంలో పాల్గొన్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని వైశ్య సంఘం భవనంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతా జయంతి సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , అగ్రోస్ చైర్మన్ కాసులబాలరాజు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా కృషి

## సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్, సీ.పీ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్








గంజాయి, క్లోరోఫామ్, అల్ప్రాజోలం వంటి మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు. మత్తు పదార్థాల రవాణాపై నిరంతరం నిఘాను కొనసాగించాలని, ఎలాంటి సమాచారం తెలిసినా పరస్పరం పంచుకుంటూ వీటి నిరోధానికి పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్లాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమన్వయ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అధికారులకు పలు సూచనలు చేశారు. యువత ముఖ్యంగా విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా అన్ని విద్యా సంస్థలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే లోపు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని, మాదక ద్రవ్యాల నిరోధక కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చూడాలన్నారు. విద్యా సంస్థలకు 100 మీటర్ల లోపు పాన్ షాపులు, ఇతర దుకాణాలలో సిగరెట్లు, గుట్కాలు, నికోటిన్ కలిగిన పదార్థాలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు అలవాటుపడితే వారికి డీ అడిక్షన్ సెంటర్లో చేర్పించి, ఆ అలవా టును మానుకునేలా చూడాలన్నారు. మెడికల్ షాపులలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిషేధిత ఔషధాలను విక్రయించకుండా గట్టి నిఘా ఉంచాలని, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహి ంచాలని సూచించారు. పోలీసు శాఖ ద్వారా కూడా తనిఖీలు జరిపిస్తామని తెలిపారు. ముఖ్యం గా జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ, ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుండి వివిధ మార్గాల ద్వారా గుట్టుగా ఇక్కడికి తరలిస్తున్నారని అన్నారు. ఎక్కువగా రైలు మార్గం ద్వారా రవాణా చేసే అవకాశాలు ఉన్నందున రైల్వే అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు వాటి వినియోగాన్ని నియంత్రించవచ్చని అన్నారు. గంజాయికి ప్రత్యామ్నాయంగా ఓ.పీ.ఎం చాకొలేట్ లు వంటి వాటిని వినియోగిస్తారని, స్థానికంగా వాటిపై నిషేధం ఉన్నందున అలాంటి వాటి విక్రయాలపై నిఘా ఉంచాలన్నారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వల గురించి ఆరా తీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మూతపడిన పరిశ్రమలలో బాయిలర్లను వినియోగిస్తూ అల్ప్రాజోలం తయారు చేసే అవకాశాలు ఉన్నందున, అలాంటి ప్రదేశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని హితవు పలికారు. గత నెలలో జిల్లాలో ఐదు కిలోల వరకు గంజాయి నిల్వలను, 1.5 కిలోల అల్ప్రాజోలంను పట్టుకోవడం జరిగిందని ఈ సందర్భంగా సీ.పీ వివరించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీఐఈఓ రవి కుమార్, వ్యవసాయ, విద్య, అటవీ, రవాణా, వాణిజ్య పన్నులు, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి 15 చెక్కులను దాదాపు 12లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గంలోనీ పలు కాలనీల లోని బాధితులకు సీఎం సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగి స్తాన్నారు. పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుం టామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తాం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం అని ఆయన గుర్తు చేశారు. రుణమాఫీ చేసి చూపించాం రైతు భరోసా అందిస్తున్నాం, మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకముద్వర నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గడుగు గంగాధర్, ఖుద్దూస్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ వనరుల దోపిడీకి వ్యతిరేకంగా అల్లూరి పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





దేశంలో ఉన్న వనరుల దోపిడీకి వ్యతిరేకంగా కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో ఉద్యమిం చాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు వనమాల సత్యం పిలుపునిచ్చారు. కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా పి డి ఎస్ యూ, పి వై ఎల్, ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో మార్కండేయ మందిర్ వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా, ఆదివాసుల హక్కుల కోసం వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు. నేడు దేశంలో కార్పొరేట్ పెట్టుబడిదారులకు దేశ వనరులను ఖనిజ సంపదను అప్పగించడానికి ఆపరేషన్ కాగర్ పేరుతో ఆదివాసి బిడ్డలను చంపుతున్నారని, ఆపరేషన్ కాగర్ వెంటనే నిలిపివేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న విద్య వైద్య వ్యతిరేక విధానాలపై, ఉపాధి అవకాశాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శివకుమార్, రమేష్, మనోజ్, నిఖిల్, భాస్కర్, మల్లికార్జున్, రాజు, ముక్తశ్రీ, శంకర్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ సరస్వతి బ్రహ్మదేవుల కళ్యాణం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

.మాక్లూర్ మండల కేంద్రములో శ్రీ సరస్వతి మాత బ్రహ్మదేవుల కళ్యాణం శనివారం 10.05. 2025 న జరుపబడుతుందని, ఆలయపూజారి జనార్దన్ పంతులు తెలిపారు.ఉదయం 4.00 గంటలకు అమ్మవారికి మహా అభిషేకం.8.00 గంటలకు మహాహెూమం.11 .00 గంటలకు శ్రీశ్రీశ్రీ సరస్వతి మాత బ్రహ్మదేవుల కళ్యాణం ఉంటదని, 12.30.అమ్మవారి ప్రసాదం, మధ్యాహ్నం 1.00 గంటకు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని పూజారి జనార్ధన్ పంతులు తెలియజేశారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

వైశాఖ శుద్ధ దశమి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ జన్మోత్సవం సందర్భంగా బుధవారం బోధన్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద గల శ్రీ నగరేశ్వర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండి పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు ఆలయంలో అమ్మ వారిని దర్శించుకుని అమ్మవారికి నూతన వస్త్ర అలంకరణ, అష్టాదశ దశ పండ్ల రసాలతో అభిషేకాలు, పంచామృత అభిషేకాలు, కుంకుమార్చన పూల అర్చనలటో భజనలు, కీర్తనలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు.కొత్త రాజేశ్వర్, గంజి వెంకటేశం, పబ్బ మురళి, కంటాల రమేష్, కన్నె సంతోష్, వాసర గంగాధర్, గంగం కిరణ్, పార్శి శ్రీధర్, శక్కర్ నగర్,కొత్త బస్టాండ్,ఎల్.బి.ఎస్.నగర్, రాకాసిపేట్,పోస్ట్ ఆఫీస్ ఏరియాల ఆర్యవైశ్య సంఘ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (07-05-2025)MADKAA_times of varha main (13-2).qxd 5/8/2025 6:43 AM Page 4

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
08-05-2025


# ప్రతి ఒక్కరికి చదువు ముఖ్యం : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రతి ఒక్కరికి చదువు చాలా ముఖ్యమని, పూర్తి విజ్ఞానాన్ని సంపాదించుకుని జీవితంలో ఉన్నత స్థాయిలో నిలిచేందుకు విద్య దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని కాసీపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అక్షరాస్యత కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్, కాసీపేట మండల తహశీల్దార్ భోజన్న లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాత్రి తరగతులతో నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. మనిషికి మాత్రమే చదవగలిగే, రాయగలిగే, తెలుసుకునే జ్ఞానం ఉంటుందన్నారు. కాసీపేట మండలంలో ప్రారంభించిన ఈ కార్యక్రమం మరిన్ని ప్రాంతాలలో చేసేందుకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు వృత్తి శిక్షణలో నైపుణ్యత పొందాలని సూచించారు. మండలంలోని గ్రామ పంచాయతీలకు 2 కుట్టు మిషన్ల చొప్పున అందించడం జరిగిందన్నారు. కుటీర పరిశ్రమలను ప్రోత్సహిస్తూ, అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అటవీ భూములు, పోడు భూములలో వెదురు సాగుకు అవకాశం ఉంటుందన్నారు. మండలంలోని విద్యార్థులకు వేసవిలో వేసవి క్రీడా శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, దాదాపు జిల్లాలోని 50 పాఠశాలలలో వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. జీవితంలో మార్పు రావాలంటే చదువుకోవాలని, మార్పుతో పాటు సమాజంలో గౌరవం లభిస్తుందని తెలిపారు. చదవడానికి రాత్రి తరగతులలో వయోజనులు విద్యపై చూపిస్తున్న శ్రద్ధ అభినందనీయమని, మరింత మందికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. మండలాన్ని 100 శాతం అక్షరాస్యత మండలంలో తీర్చిదిద్దేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సప్తర్అలీ, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బిసిటియు ఆధ్వర్యంలో డిఇవో కు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులతో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితరాణా ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల సమావేశంలో నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ ట్రైనింగ్ లో మూడు విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పురస్కారాలు అందుకున్న సందర్భంగా డిఇఓ పార్షి అశోక్ కుమార్ ను ఆయన స్వగృహంలో బిసిటియు పక్షాన శాలువా పూల బొకే తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షుడు ఎ. మోహన్, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, కోశాధికారి రాజు, గౌరవ సలహాదారులు రమణ స్వామి, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షుడు గంగోనె సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# డంక్ అండ్ డ్రైవ్ కేసులో రెండురోజుల జైలు శిక్ష...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఓ వ్యక్తికి రెండురోజుల జైలు శిక్ష పడినట్లు ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు. ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 14 నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్లో పరిమితికి మించి మద్యం తాగి వాహనం నడపడంతో పట్టుబడిన ఎడపల్లి గ్రామానికి చెందిన ఓవ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు.ఆ వ్యక్తిని స్థానిక పోలీసులు కోర్టులో హాజరుపరచగా బోధన్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ స్టేట్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి 2రోజులు జైలు శిక్ష విధించారు. మద్యం తాగి వాహనాన్ని నడపడం చట్టరీత్యా నేరమని తాగి వాహనాలు నడపరాదని ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు.

# చిన్న గుజ్జుల్ తాండలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని చిన్న గుజ్జుల్ తాండ లో బుధవారంఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు సిసి రోడ్డు నిర్మాణ పనులు కాంగ్రెస్ నాయకులు ప్రారంభించరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎమ్మెల్యే మదన్ మోహన్ సిసి రోడ్డు నిర్మాణం కొరకు 10 లక్షల నిధులు మంజూరు చేసారని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# అల్లూరి సీతారామరాజుకు టియుసిఐ విప్లవ నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మన్యం వీరుడు, స్వాతంత్ర్యోద్యమ గెరిల్లా పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లిలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మట్టి లాంటి మనుషులను మర ఫిరంగులుగా చేసి బ్రిటిష్ సామ్రాజ్యవాధాన్ని గడగడలాడించిన విప్లవ వీరుడు కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. అటవీ భూములపై ఆదివాసీలకే హక్కులు ఉండాలని విదేశీ, పరాయి పెత్తనాలను ధిక్కరించిన ధీశాలి అని అన్నారు. ఆదివాసీ, గిరిజనుల హక్కులను కాలరాస్తున్న నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను అల్లూరి స్ఫూర్తితో ప్రతిఘటించాలన్నారు.అడవులపై ఆదివాసులు, గిరిజనులకే హక్కులు ఉండాలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామన్నారు. దోపిడీ పీడనలు లేని సమసమాజం కోసం, మతోన్మాదానికి,సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే అల్లూరికి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. వెంకన్న, డి. రాజేశ్వర్, జిల్లా నాయకులు లింగం, లక్ష్మణ్, రాజేశ్వర్, లక్ష్మీనారాయణ, గంగాధర్, అన్వర్, మల్లేష్, మోహన్, దేవిదాస్, విశ్వనాథ్, ధర్మపురి, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీకల్లు, మాదక ద్రవ్యాలపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త-మాక్లూర్



తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో బుధవారం ఉదయం మాక్లూర్, గుత్పా గ్రామాలలో మరియు సాయంత్రం మాణిక్ బండర్, ఒడ్యట్పల్లి గ్రామాలలో మాదక ద్రవ్యాలు, కల్తీకల్లుపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ముందుగా మండల కేంద్రం మాక్లూర్ లో ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా నార్కోటిక్స్ డీఎస్పీ ఎన్. బుచ్చయ్య హాజరై ప్రసంగించారు. డ్రగ్స్ మరియు కల్తీకల్లు విషయంలో 1908కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు సైతం కల్తీకల్లుపై అవగాహన పెంపొందించుకోవలని సూచించారు. కార్యక్రమంలో మక్లూరు ఎస్ఐ ఎం.రాజశేఖర్, ఎంపీడీవో లక్ష్మారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ముత్తన్న, గ్రామ కార్యదర్శులు, గ్రామ సమైక్య మహిళా సభ్యులు, స్థానిక పోలీస్ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్ వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాణాకలాన్ ఫీడర్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రాణాకలాన్ ఫీడర్ సబ్ స్టేషన్లలో నెలవారి మరమ్మత్తుల కొరకు గాను నేడు ఎడపల్లి సబ్ డివిజన్ పరిధిలోని రాణాకలాన్ 33/11కేవి పరిధిలో గల గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో 2గంటలపాటు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ పేర్కొన్నారు.ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ ఫీడర్ పరిధిలో గ్రామాల్లో నేటి ఉదయం 8నుండి 10గంటల వరకువిద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు,పరిశ్రమ యాజమాన్యాలు సహకరించాలని కోరారు.ఉదయం 10తర్వాత విద్యుత్ సరఫరా ఉంటుందని అన్నారు. ప్రతి నెల విద్యుత్ మరమ్మత్తుల కొరకు విద్యుత్ సరఫరాను రెండు గంటల పాటు నిలిపివేయునట్లు ఆయన తెలిపారు.

# తెలుగోని తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన మన్యం వీరుడు - అల్లూరి

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా కోటగల్లిలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పూల మాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు భారత స్వతంత్ర సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని, ఆయన జరిపిన సాయుద పోరాటం స్వతంత్ర పోరాటంలో ఒక ప్రతేక అధ్యాయానికి నాంది పలికిందన్నారు. తెలుగు జాతి పౌరుషన్ని ప్రపంచానికి చాటిన వీర కిషోరం మన అగ్గిపిడుగు అల్లూరి అని పేర్కొన్నారు. మన్యం ప్రజల మాన, ప్రాణ రక్షణకు తెల్ల దొరలను ఎదురించి, గిరిజన జాతిని ఏకం చేసి అణగారిన గిరిజన జాతిలో విప్లవ చైతన్యాన్ని రగిలించి గేరిల్ల యుద్ధ నైపుణ్యలను నేర్పించి బ్రిటిష్ సామ్రాజన్ని గడ గడలడించిన వీరుడు మన అల్లూరి అని కొనియాడారు. ఆ మహావీరుడు గిరిజన జాతికే కాదు యావత్తు భారత దేశానికే ఆదర్శప్రాయం అన్నారు. భారత మాత దాస్య శృంకాలను తెంచడానికి సాగిన సమరంలో తన ప్రాణాలను త్యాగం చేసిన వీరుడు అల్లూరి అని కొనియాడారు. అటువంటి మహనీయున్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోని సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదురించే విధంగా, భారత దేశం (భారత మాత )కోసం అవసరం అయితే ప్రాణత్యాగానికి కూడా వెనుకడుగు వేయకూడని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేద్రమోదీ.. అల్లూరి సీతారామరాజు పోరాటాలకు గుర్తుగా 125వ జయంతి రోజు అజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో 30 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయాన్ని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మన్యం వీరుడు మన అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా శివ పార్వతి యూత్ ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు చింతకాయల రాజు, ధర్మపురి, సతీష్, శంకర్ పాల్గొన్నారు.

## "తగ్గేదే లే"

# పంచులు, కిక్కులతో అదరగొట్టిన పోలీస్ బాస్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



లా అండ్ ఆర్డర్ లోనే కాదు.. మార్షల్ ఆర్ట్స్ లో సైతం "తగ్గేదే లే" అంటూ తన ముద్రను వేసుకుంటున్నారు నిజామాబాద్ జిల్లా పోలీస్ బాస్. పూర్వం ఆత్మరక్షణ కోసం వినియోగించే కర్ర సాము నుంచి ప్రస్తుతం ఆధునిక యుగంలో టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ లోను ఆయన ప్రతిభను అద్భుతమైన రీతిలో ప్రదర్శించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ తైక్వాండో అకాడమీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అందరిని అదరగొట్టేశారు. కర్ర సాము నుంచి తన విన్యాసాన్ని ప్రారంభించి బాక్సింగ్ పంచులు, కరాటే కిక్కులు, ఇక లేటెస్ట్ ఫిజికల్ ఎక్సైజ్ కు చెందిన టైర్ లిఫ్టింగ్ అండ్ డ్రాపింగ్, రోప్ ఎక్సైజ్ వంటి వాటిని తనదైన శైలిలో అద్భుతంగా ప్రదర్శించాడు. వీటన్నింటిని పూర్తిచేసి ఇంకా ఏమన్నా ఉన్నాయా అనే రీతిలో ఈ తరం యువతను ఉర్రూతలూగించే విధంగా తగ్గేదే లే అంటూ తన స్కిల్స్ ను, ఎక్స్ట్రార్డినరీ ఎనర్జీని ప్రదర్శించి వీక్షకులను ఉర్రూతలూగించే విధంగా.. ప్రోత్సహించే విధంగా తన నైపుణ్యాన్ని వ్యక్తపరచారు. జిల్లా పోలీస్ బాస్ ఈ విధంగా విన్యాసాలు చేయడం వీక్షకుల్లో మరింత ఆసక్తిని నింపింది. ఎంతోమందిని ప్రోత్సహించే విధంగా ఆయన టాలెంట్ ను ఈ విధంగా చూపించడం విశేషం.

# పర్మిషన్ లేకుండా ప్రచారాలు కొనసాగిస్తున్న ప్రైవెట్ స్కూల్ యాజమాన్యం

## స్కూల్ మీద అనుమాతి లేకున్నా అనుమతులు వచ్చాయంటూ అడ్మిషన్లు, జోరుగా ప్రచారాలు..

## నాసుర్లబాద్ మండల విద్యాధికారికి వినతి పత్రం అందచేస్తున్న (బిసివిఎస్) (ఏఐఎస్బి )విద్యార్థి సంఘాల నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నాసుర్లబాద్ మండలం ఎక్స్ రోడ్ లో గల ఉన్న శ్రీ వెంకటసాయి విద్యానికేతన్ ప్రైవెట్ స్కూల్ ప్రభుత్వ అనుమతితో ఉన్నపటికి ఇప్పుడు అభి ఇంటర్నేషనల్ ప్రైవెట్ స్కూల్ అనుమతి వచ్చింది అంటూ అడ్మిషన్లు, ప్రచారాలు కొనసాగిస్తూనరాని బీసీ విద్యార్థి సంఘాం ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తు, ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు భైరపూర్ రవీందర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాసుర్లబాద్ మండలం కేంద్రంలో గల ఎక్స్ రోడ్ లో ఉన్న అభి ఇంటర్నేషనల్ స్కూల్ జిల్లా మండల విద్యాశాఖ అధికారులునుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండానే అభి ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో అడ్మిషన్లు ప్రారంబిస్తూ,ప్రచారాలు కొనసాగిస్తూకరపత్రాలతో,హోర్డింగ్ లతో,ఫ్లెక్సీలతో విద్యార్థుల తల్లి,దండ్రులను మబ్బపెడుతూ మోసం చేస్తున్నారని వారు అన్నారు. ఈ విషయంపై నాసుర్లబాద్ మండల విద్యాశాఖ అధికారికి వివరణ కోరగా నాసుర్లబాద్ మండల కేంద్రంలోని అభి ఇంటర్నేషనల్ ఇ ప్రైవెట్ స్కూల్"కి ఎలాంటి పర్మిషన్ లేదని,మా విద్యాశాఖ కార్యాలయం నుండి ఆ స్కూల్ కి ఎటువంటి ధ్రువీకరణ ఇవ్వలేదని ఆయన చెప్పడం జరిగిందని వారు అన్నారు.అలాగే కామారెడ్డి జిల్లాలో కొన్ని ప్రైవెట్ స్కూల్ యాజమాన్యలు ఈ విద్యా సంవత్సరం పూర్తి కాకముందే అడ్మిషన్లు ప్రారంభం ఆయాయా నీ మరికొన్ని ప్రైవెట్ పాఠశాలలు ఇప్పటికేప్రచారాలుమొదలుపెట్టాయని వాటిపై కూడా తక్షణమే జిల్లా విద్యాధికారూలు జిల్లా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బీసీ విద్యార్థి సంఘం ఏఐఎస్బి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృక్తం చేస్తామని వారు తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
08-05-2025
5

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కొరకు కమిటీ సభ్యులు, అధికారులతో అవగాహన సదస్సు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన బాన్సువాడ నియోజకవర్గ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కొరకై గ్రామ,వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులతో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో పోచారం మాట్లాడుతూ.. సొంత ఇల్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఇంటినిమహిళల పేరుమీదే మంజూరు చేస్తారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల ద్వారా పార దర్శకంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపిక చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక లో ఎటువంటి రాజకీయలకు జోక్యం లేకుండాచూడాలిఅనితెలిపారు.జాబితాలో పేరు లేని వారు నిరాశ చెందవద్దు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల రెండవ విడత ఎంపిక జరుగుతుంది, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ప్రతి గ్రామంలో అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందరూ కూర్చొని నిర్ణయించాలి అని సూచించారు.అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, ఒకటికి రెండు సార్లు పరిశీలించిన తరువాత ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక జరగాలని పేర్కొన్నారు.గ్రామ, వార్డుసభల్లో ఆమోదం పొందిన తరవాతే లబ్ధిదారులను కలెక్టర్ ఎంపిక చేస్తారనితెలిపారు. లబ్ధిదారుల



జాబితాను జిల్లా కలెక్టర్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిని సంప్రదించి ఇంటిని మంజూరు చేస్తారన్నారు. 400 చదరపు అడుగుల్లో ఇంటి నిర్మాణం చేపట్టాలి. కిచెన్, బాత్రూం ప్రత్యేకంగా ఉండాలి. ఆర్ సీసీ రూఫ్‌తో ఇంటిని నిర్మించాల్సి ఉంటుంది అని తెలిపారు.మన బాన్సువాడ నియోజకవర్గం మొత్తానికి గాను 3514 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు ,మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతోపాటు బాన్సువాడ నియోజకవర్గం లోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అధికారులు, కార్యకర్తలు ,తదితరులు, పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




అకాల వర్షానికి రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యం తడవడం జరిగిందని, తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి నాయకులు దేవరనేని సంజీవరావు, వంజరి వెంకటేశ్ లు డిమాండ్ చేశారు. బుధవారం వారు మండలంలోని పొన్నారం, వెంకటాపూర్, లేమూరు గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఐకెపి, పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లు బస్తాలలో నింపి, కాంటా వేసి ఉంచిన సంచులు, అకాల వర్షానికి పూర్తిగా తడవడం జరిగిందని, ఈ వడ్లను మరల ఆరబెట్టకుండా, మైచర్ చేయకుండా, గన్ని సంచులను వెంటనే రవాణా చేయాలని కోరారు. ఈ విషయమే సంబంధిత అధికారులు సంప్రదించగా, వారు తమకు సంబంధం లేదని, తమకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదని, మరల మైచర్ చేయాలని తెలిపారన్నారు. వెంటనే రైతులకు ఇబ్బంది కలగకుండా తడి వడ్ల సంచులను వెంటనే రైస్ మిల్లులకు రవాణా చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయకుండా రైతులను ఇబ్బంది పెడితే ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి, రైతులకు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షుడు పెంచాల రంజిత్, నాయకులు ధరవేణి రవి, కర్రీ రాజయ్య, దుర్గం మల్లేష్, గంజి రాజేష్, మనుబోతుల రమేష్, సిద్ధన లచ్చన్న, సూరిమిల్ల రామకృష్ణ, సైలేంద్ర శ్రీనివాస్, జుబ్బిడి దిలీప్, సుద్దాల సత్తయ్య లు పాల్గొన్నారు.

# బాన్సువాడ మున్సిపల్ కమిషనర్‌కు ఒకరోజు సమ్మె నోటీసు

## అందించిన సిఐటియు నాయకులు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ కిసిఐటియు నాయకులు ఖలీల్, మున్సిపల్ వర్కర్లు కలిసి ఒకరోజు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈనెల20తేదీనభారతదేశవ్యాప్తంగా మున్సిపల్ వర్కర్లు ఒకరోజు సమ్మె చేస్తారని నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఖలీల్ మాట్లాడుతూ ఈ సమ్మె ముఖ్య ఉద్దేశం బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కాల రాస్తా ఉంది .దానికి వ్యతిరేకంగా కనీస వేతనాలు 26000 రూపాయలు, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యాలు, నిత్యవసరల ధరలను డీజిల్ ధరలను తగ్గించాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలో లేబర్ కోర్టు యధావిధిగా కొనసాగించాలనిభారతదేశ వ్యాప్తంగా మున్సిపల్ వర్కర్లు సమ్మె చేస్తారు. అదేవిధంగా మున్సిపల్ వర్కర్లు కాకుండా వేరే రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు బిజెపి ప్రభుత్వం అధికారంలో రాకన్న ముందు ఏదైతే హామీలు ఇచ్చిందో, ఆ హామీలన్నీ నెరవేరుచాలని, ప్రతి కార్మికుడికి కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాల్లో



పనిచేస్తున్న కార్మికులను సిఐటియు జిల్లా కమిటీ ఈ సమ్మెను విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో వర్కర్లు బుజ్జిగారి సాయిలు, వెంకట్ ,శివ రాజులు, తదితరులు, పాల్గొన్నారు.

# కుర్నాపల్లి లింగేశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిస్థాపన...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామ శివారులోని గుట్టపై గల నరసింహ స్వామి ఆలయం వద్ద గల లింగేశ్వర ఆలయంలో బుధవారం విగ్రహ ప్రతిస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో లింగం, గణపతి, నంది, నాగ దేవతల విగ్రహాలను శ్రీ శివానంద భారతి, శ్రీ బ్రహ్మానంద సరస్వతి, శ్రీ మహారాజ్ స్వామిల చేతుల మీదుగా ప్రతిస్థాపన నిర్వహించారు. ఈమేరకు ఆలయంలో యజ్ఞం,అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ప్రతిరోజు కార్యాచరణ ప్రణాళికతో నాణ్యత గల దర్యాప్తు చేయాలి అని కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర సిబ్బందిని సూచించారు. బుధవారం బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్, బాన్సువాడ, పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీం, ఎస్ హెచ్ ఓ, మెయిన్ రెస్ట్ రూమ్, లాకాప్ రూమ్ ,స్టేషన్ పరిసరాలు, పార్కింగ్ స్థలాలను, సుదీర్ఘంగా పరిశీలించారు. స్టేషన్ సిబ్బంది విధి నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు స్పష్టమైన ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఆధారంగా పనిచేయాలని, ప్రతి కేసులో దర్యాప్తు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలు పోలీస్ స్టేషన్కు నమ్మకంతో వస్తారనే విషయాన్ని గమనించి ఆ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పోలీసులు సేవలు ఉండాలన్నారు. అత్యవసర సేవలైన డయల్ హండ్రెడ్ కాల్స్ కు బ్లూ క్లో లర్ట్ సిబ్బంది తక్షణమే స్పందించాలన్నారు. ఆన్లైన్ బెట్టింగ్స్ ,సైబర్ క్రైమ్స్ లపై ప్రజలలో అవగాహన పెంచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు భద్రత నియమనిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలు నివారించాలన్నారు. పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న అందరితో మాట్లాడి తగు సూచనలు సలహాలు చేయడం జరిగింది. అలాగే స్టేషన్ పరిసరాల్లో శుభ్రత, ఆహ్లాద వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకు



రావాలని తెలియజేశారు. బ్లూ క్లో ర్ట్స్ పెట్రోలింగ్ సమర్థవంతంగా నిర్వహించి దొంగతనాలు నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కేటాయించిన గ్రామాలను సంబంధిత పోలీసు అధికారి తరచు సందర్శించి సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# 'గాంధారి' పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్సై ఆంజనేయులు

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండలం చిన్న పోతంగల్ గ్రామంలో గుర్తుతెలియని దొంగల ముఠా రెండు ఇండ్లలో దొంగతనం చేసి బంగారు వస్తువులు, డబ్బులు ఎత్తుకపోయినారు. గాంధారి మండల ప్రజలు అందరూ కూడా అప్రమత్తంగా ఉండి రాత్రిపూట యువకులు, పెద్దలు గస్తీ కాయగలరని, అలాగే ఉదయం పూట గుర్తుతెలియని వ్యక్తులు వివిధ వేషాధారంలో కానీ, లేదంటే ఏదైనా బొమ్మలు గాని, వస్తువులు గాని, గొంగళ్లు,చెద్దర్లు గాని, వివిధ రకాల వస్తువులు అమ్మేవారు అనుమానాస్పదంగా కనిపిస్తే తక్షణమే పోలీస్ స్టేషన్ కి తెలుపగలరు. అలాగే రాత్రి వేలల్లో ఎవరైనా మీ గ్రామంలో అనుమానాస్పదంగా కనబడిన వెంటనే గాంధారి పోలీస్ స్టేషన్ గాని( 8712666228/ 8712686165)కి గాని డయల్ 100కి గాని ఫోన్ చేయగలరు. గుర్తుతెలియని దొంగల ముఠా తిరుగుతున్నది కావున మండల ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండగలరు. ఎస్సై ఆంజనేయులు తెలిపారు

# ఘనంగా వాసవి మాత జయ ఉత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంలో బుధవారం ఆర్యవైశ్యులకుల దైవం కలియుగ దైవం ఆర్యవైశ్యుల ఆడపడుచు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఆర్య వైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం నుంచి ఉదయం బైక్ ర్యాలీలతో వెళ్లి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నిర్మించే చోట వాసవి జెండా ఆవిష్కరణ చేసి వేద బ్రాహ్మణులచే పూజలు నిర్వహించారు. అనంతరం వైశ్య భవనం పునర్మాణంలో భాగంగా పుణ్యా వచన కార్యక్రమం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకము కుంకుమార్చన సత్యనారాయణ వ్రతం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర అమ్మవారి జీవిత చరిత్ర వాసవి మాత పారాయణం సౌందర్యలహరి లలిత సహస్రనామాలు అన్నప్రసాద వితరణ అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవ విగ్రహంతో వీధుల గుండా రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా సమితి వారందరూ కలిసి సతీ సమేతంగా పిల్లాపాపలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెజగం సంతోష్, గుప్తా బొంపల్లి రాజులు, గుప్తా తాటి మధుసూదన్, తాటి విశ్వేశ్వర్,తాటి లింగమూర్తి,కొత్త శ్రీనివాస్ ,కొక్కొండ మహేష్, పత్తి శ్రీధర్, తోట ప్రశాంత్ కుమార్,గౌరిశెట్టి బాలరాజు, బెజగం ప్రవీణ్, పత్తి లక్ష్మీ కాంత, గుప్తా తాటి దినేష్ కుమార్ గుప్తా, తదితరులు సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు

# చిన్న పోతంగల్‌లో రెండు ఇండ్లలో చోరీ

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ సంతోష్ కుమార్





టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి :

గాంధారి మండలం చిన్న పోతంగల్‌లో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రెండిళ్లలో చోరీకి పాల్పడినట్లు సీఐ సంతోష్ కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన కుమ్మరి రోజా అదే గ్రామంలో వడ్ల రమేష్ అనే వ్యక్తి ఇంట్లో కిరాయికి ఉంటుంది. బుధవారం రాత్రి తన కిరాయికి ఉంటున్న ఇల్లుకు తాళం వేసి అదే గ్రామంలో గల తన తల్లిగారింట్లో పడుకోడానికి పోగా, అర్ధరాత్రి రెండు గంటల సమయంలో తన ఇంటి పక్కన కిరాయి కి ఉంటున్న చాకలి శంకర్, కుమ్మరి రోజకు ఫోన్ చేసి మీ ఇంటి తాళం కోసి తలుపులు తెరిచి ఉన్నాయని తెలుపగా వెంటనే ఆమె వచ్చి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లుగా గుర్తించిందన్నారు. ఇంట్లో గల దాదాపు ఏడున్నర మాసాల బంగారము, 12 తులాల వెండి మరియు కొంత నగదును ఎత్తుకెళ్లారని ఆమె ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. అలాగే అదే గ్రామానికి చెందిన కొర్రి గౌరవ్వ అదే రోజు రాత్రి బయట పడుకోగా వర్షం పడుతున్నందున తన నివాసముంటున్న ఇంట్లోకి వెళ్లి తర్వాత తలుపులు పెట్టుకోక పోవడంతో ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఇంట్లో గల నగదు 12 తులాల వెండి మరియు మెడలో గల బంగారు గుండ్లను ఇద్దరు వ్యక్తులు వచ్చి కత్తితో బెదిరించి దొంగతనం చేశారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. నేర స్థలాలను పరిశీలించిన సిఐ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు .

# గ్రామస్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశాలు పెంపొందించే లక్ష్యంతో ఎస్బిఐ బ్యాంకు సౌజన్యంతో గ్రామ స్వరాజ్య సంస్థ అధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని గాంధారిలో ప్రారంభించారు అందులో భాగంగా సబ్సిడీతో 6500రూపాయలకు కుట్టు మిషన్లను గాంధారిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కో ఆర్డినేటర్ వెంకటలక్ష్మి ఆదేశాలతోముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించాము అని గాంధారి మండల వాలంటీర్ ట్రైనర్ అంబల్ల నిర్మల తెలిపారు. ముఖ్య అతిథులుగా, ఏపీఎం గంగరాజు, తాజా మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్,మాజీ ఎంపిటిసి తూర్పు రాజులు, ఆకుల లక్ష్మణ్,సిసి రాజు, గ్రామ సంఘం అధ్యక్షురాలు ఫైమా, వివో ఏ లక్ష్మీ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 08-05-2025


# అత్యవసర సర్వీసుల సిబ్బంది సెలవులు రద్దు

- రాష్ట్రంలో పూర్తి అప్రమత్తత
- ఐటీ, రక్షణ సంస్థల వద్ద భద్రత కట్టుదిట్టం
- అత్యవసర మందులు అందుబాటులో ఉండాలి
- నేడు కొవ్వొత్తుల ర్యాలీ: సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :



ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో అత్యవసర సర్వీసుల సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంత్రులు, అధికారులు, ఉద్యోగులు అందరూ అందుబాటులో ఉండాలన్నారు. భారతీయులంతా ఆర్మీకి బాసటగా నిలవాలని కోరారు. ఇది రాజకీయాలకు అతీతంగా అందరూ ఒక్కటిగా ఉండాల్సిన సమయమని చెప్పారు. ముఖ్యమంత్రి బుధవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. దేశ రక్షణలో హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాంతం కావడంతో పాటు అనేక రక్షణ సంస్థలు ఉండడం, ఐటీకి కేంద్రమైన నేపథ్యంలో తాజా పరిస్థితులపై అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండేలా దిశా నిర్దేశం చేశారు. మంత్రులు, అధికారుల విదేశీ పర్యటనలు ముందే ఖరారైనవి ఉంటే తాత్కాలికంగా రద్దు చేసుకోవాలని సీఎం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అక్రమ మార్గాల్లో వచ్చి ఇక్కడ నివసిస్తున్న వారెవరైనా ఉంటే తక్షణమే అదుపులోకి తీసుకోవాలని సీఎం ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి, 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నెంబర్ ఇవ్వాలని సూచించారు. సైబర్ దాడులు జరిగే అవకాశాలున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని, అన్ని జిల్లా కేంద్రాలు, సున్నిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. ఐటీ, డిఫెన్స్ సంస్థల సమీపంలో భద్రతను పెంచి నిరంతర తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్లపై ఒక కన్ను వేసి ఉంచాలని, శాంతి సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. 'బ్లడ్ బ్యాంకుల్లో నిల్వలను సిద్ధం చేసుకోవాలి. అత్యవసర మందులు అందుబాటులో పెట్టుకోవాలి. ప్రైవేట్ ఆస్పత్రుల్లో అందుబాటులో ఎన్ని బెడ్స్ ఖాళీగా ఉన్నాయన్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించాలి. రెడ్‌క్రాస్‌తో సమన్వయం చేసుకుంటూ వెళ్లాల'ని సూచించారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూసుకోవాలన్నారు. సమావేశంలో డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, హోం శాఖ కార్యదర్శి రవిగుప్తా, ఆర్మీ, విపత్తు నిర్వహణ, సంబంధిత ఇతర విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా, భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పాల్గొంటారని సీఎంవో వర్గాలు తెలిపాయి. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన మాక్ డ్రిల్‌ను సీఎం పర్యవేక్షించారు. అంతకుముందు ఢిల్లీ పర్యటనలో ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఫోన్ చేసి వెంటనే హైదరాబాద్ వచ్చేయాలని సీఎం సూచించారు.

## మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యం




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–

ఆకతాయిల ఆట కట్టించి, మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యమని షీ టీం సభ్యులు తెలిపారు. బుధవారం జిల్లాలోని సిసిసి నస్పూర్ పట్టణంలోని వెంకటేశ్వర్ల ఆలయ ప్రాంగణంలోని శ్రీనిధి నృత్య శిక్షణ శిబిరంలో విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వారి పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలపాలని సూచించారు. ఈసందర్భంగా వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ, మహిళలు ఎదైనా సమస్య వస్తే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి, సంబంధిత విభాగాలకు సమాచార అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరీ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలంటే షీ టీం నెంబర్ 6303923700 ను సంప్రదించాలని, అదేవిధంగా అత్యవసర సమయంలో డల్ 100కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి వృత్యాలయం వ్యవస్థాపకురాలు, నృత్య గురువు కాపుడి వసుధ, షీ టీం సభ్యులు జ్యోతి, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు సంస్థాగత మద్దతు

జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవి కిరణ్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–

జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంస్థాగత మద్దతు బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ బ్యాంకు మద్దతుతో ఎంఎస్ఎం ఈ క్రింద తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాలలోని జిల్లా పరిశ్రమల కేంద్రాలలో ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తుందని, తద్వారా మార్కెట్ యాక్సిస్, క్రెడిట్ లభ్యత, పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత, అనుభవం కలిగిన వ్యక్తుల నుండి ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్ లను ప్రతి జిల్లాకు నియమించేందుకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మేనేజ్మెంట్, కామర్స్, ఇంజనీరింగ్ నేపథ్యంలో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కు ప్రాధాన్యత ఉంటుందని, అర్హత, ఆసక్తి గలవారు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆన్లైన్లో www.nimsme.gov.in వెబ్ సైట్ లో, జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎస్ –25 లో గల జిల్లా పరిశ్రమల కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు క్రీడా కిట్లు పంపిణీ

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–

వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు క్రీడ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని, క్రీడాకారులు ఈ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా క్రీడా యువజన సేవల శాఖాధికారి కీర్తి రాజ్ వీరు తో కలిసి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు అందించిన క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి సందర్భంగా ప్రత్యేక క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా సెంటర్ బాక్సింగ్ కోచ్ చిలువేరు రాజేష్, ఫుట్ బాల్, వాలీబాల్, కరాటే శిక్షకులు వనిత, పున్నం చందు, రవి తదితరులు పాల్గొన్నారు.

## వారసంతలో పాము కలకలం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–

పట్టణంలోని పాత బస్టాండ్ కేకే 2 వారసంతలో బుధవారం పాము కలకలం సృష్టించింది. పట్టణంలోని పాత కేకే 2 గని సమీపంలో కొన్ని సంవత్సరాలుగా ప్రతి బుధవారం వారసంత నిర్వహిస్తుండేవారు. అదేవిధంగా పట్టణంలోని పాలచెట్టు ఎంవీటీసీ పక్కన సైతం ప్రతి గురువారం వారసంతా నిర్వహించేవారు. ఈ వార సంతలకు మార్కెట్లోని చిరు వ్యాపారులతో పాటు చుట్టుపక్కల పల్లెల నుండి సైతం ప్రజలు సంతకు వచ్చి, కూరగాయలు విక్రయిస్తుండగా ప్రజలు రైతుల వద్దనుండి నేరుగా కూరగాయలను కొనుగోలు చేస్తారు. కరోన అనంతరం పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలో నిర్వహించే వారసంత పూర్తిగా నిర్వహించకపోవడంతో పట్టణంలో ప్రతి బుధవారం కొనసాగుతుంది. ఈ సంతకు ప్రతి సంవత్సరం మున్సిపల్ అధికారులు తైబజార్ వేలంపాట నిర్వహిస్తుండగా, వేలంపాట దక్కించుకున్న కాంట్రాక్టర్ సంతలో మున్సిపల్ ట్యాక్స్ వసూలు చేయడం జరుగుతుంది. వాతావరణ పరిస్థితులు నేపథ్యంలో బుధవారం నిర్వహిస్తున్న వారసంతలో ఒక్కసారిగా పాము అలజడి సృష్టించింది. దీంతో సంతలో వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులతో పాటు సంతలో కొనుగోలు చేయడానికి వచ్చే ప్రజలు తీవ్ర భయాందోళన గురయ్యారు. దీనికి తోడు సంతలో సరైన విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో తరచుగా పోయే విద్యుత్ తో ఎక్కడ పాముకాటు గురవుతామని ప్రజలు ఆందోళన చెందారు. మున్సిపల్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆదాయంపై ఉన్న శ్రద్ధ ప్రజలకు రక్షణ కల్పించడంలో, సంత లో సౌకర్యాలు కల్పించడంలో చూపడం లేదని పలువురు వాపోయారు. కొన్ని సంవత్సరాలుగా సంత నిర్వహిస్తున్నప్పటికీ నేటికీ సంతలో ఎలాంటి సరైన సౌకర్యాలు లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, వార సంతలో శాశ్వతంగా కనీస సౌకర్యాలు కల్పించాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

# కాంట్రాక్ట్ కార్మిక రక్షణలో అధికారుల నిర్లక్ష్యం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–



సింగరేణి ఏరియాలోని సివిక్ కాంట్రాక్ట్ కార్మికులు కనీస రక్షణ పరికరాలు లేకుండా పని చేస్తున్న సింగరేణి అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తూ, వారిపై సవితి తల్లి ప్రేమను చూపిస్తూ, కాంట్రాక్టు కార్మికుల రక్షణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ బుధవారం ప్రకటనలో ఆరోపించారు. కార్మిక కాలనీలను శుభ్రపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్న సివిక్ కాంటాక్ట్ కార్మికులకు కనీస రక్షణ పరికరాలైన గ్లౌజులు, మాస్కులు ఇవ్వకుండా పనిచేయించడం చాలా దుర్మార్గమని తెలిపారు. దీంతో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యానికి గురైన కార్మికుల కుటుంబ సభ్యులను సింగరేణి ఆసుపత్రికి సైతం తీసుకెళ్తే కనీసం వైద్యం చేయలేని దుస్థితి సింగరేణిలో నెలకొందని ఎద్దేవా చేశారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోకుండా వ్యవహరించడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సివిక్ కాంట్రాక్ట్ కార్మికులపై వివక్షణ వీడి టెండర్ లో ఉన్న విధంగా కార్మికులు రావాల్సిన రక్షణ పరికరాలు అందించే విషయంలో శ్రద్ధ చూపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హెచ్డీఎఫ్సి బ్యాంక్ భీమా అమలు అయ్యేందుకు ఇప్పటికి చాలామంది కార్మికులకు శాలరీ అకౌంట్లుగా మార్చలేదని, ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి ఎంతో కొంత ఆసరా ఉండే ఇలాంటి పథకాల అమలుపై అధికారులు శ్రద్ధ పెట్టి, అమలు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సివిల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి, కాంట్రాక్ట్ కార్మికులందరికీ హెచ్డిఎఫ్సి శాలరీ ఖాతాలు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరసన, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## సర్వేనెం.354 లోని ప్రభుత్వ భూములను కాపాడిన హైడ్రా ఆధికారులకు అభినందనలు

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కె ఎల్ యూనివర్సిటీ కబ్జా చేసిన ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని, అలాగే సర్వేనెంబర్ 354లో ఉన్నటువంటి 12ఎకరాల భూముల లో నిర్మాణమైన అక్రమ నిర్మాణాలను నిన్న సాయంత్రం హైడ్రాధికారులు కూల్చివేసి అక్కడ ప్రభుత్వ భూమి అని తెలిపే బోర్డులను ఏర్పాటు చేయడాన్ని సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమితి అభినందిస్తుందని ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేఎల్ యూనివర్సిటీ,అదేవిధంగా 354లో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను కాపాడాలని గత కొద్ది రోజులుగా పత్రికా విలేకరులు, కొన్ని సామాజిక సంస్థల నాయకుల తో పాటు సిపిఐ పార్టీగా ప్రభుత్వ అధికారులకు ఆ స్థలాన్ని కాపాడాలని అనేక వినతులు ఇచ్చిందని అందులో భాగంగానే నేడు హైడ్రా అధికారులు కాపాడారని ఈ ప్రభుత్వ భూములను కాపాడటానికి ప్రయత్నించిన ప్రతి ఒక్కరికి సిపిఐ పార్టీ అభినందనలు తెలియజేస్తున్నది, ఈ నియోజకవర్గంలో ఉన్నటువంటి రాజకీయ పార్టీలు ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు మాట్లాడకపోవడం దారుణమని దీన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు కుత్బులాపూర్ నియోజకవర్గంలో పోరాటం చేస్తున్న ఒకే ఒక పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు. హైడ్రా అధికారులు కేవలం సర్వే నెంబర్ 354లోని భూములనే కాకుండా గాజులరామారంలో సర్వేనెంబర్ 329, 342, 326, 307, లలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కూడా కాపాడాలని కేవలం ఒక దగ్గర కాపాడి మరోచోట కాపాడకపోవడాన్ని అనుమానాలకు దారితీస్తుందని అన్నారు. కావున ఇలాంటి అనుమానాలకు తావు లేకుండా హైడ్రా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి అన్యాక్రాంతమైనటువంటి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని పేదలను కలుపుకొని ప్రభుత్వ భూములను కాపాడుకుంటామని అది ప్రజలదే కాబట్టి ప్రజలకు చెందేలా పోరాటం చేస్తామని ఆ దిశగా ప్రజలను సమీకృతం చేసామని వారిని పోరాటాల కోసం సన్నద్ధం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు ఇప్పటికైనా మిగతా రాజకీయ పక్షాలన్నీ సిపిఐ పార్టీ చేసే పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు, అది నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు...

## ఆపరేషన్ సింధూర్ విజయానికి మిఠాయిలు పంచుకొని సంబరాలు...

జెఎన్ టి యూ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు.



టైమ్స్ఆఫ్ వార్త– కూకట్ పల్లి

జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత సైన్యం పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై దాడి చేసినందుకు గాను మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకోవడం జరిగింది ఇందులో భాగంగా విశ్వ విద్యాలయ ఉపకులపతి టి కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్టర్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ జీవీ నరసింహారెడ్డి ని కలిసి మిఠాయిలు తినిపించుకొని విద్యార్థులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు మాట్లాడుతూ భారత సైన్యం భారత ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై చేసిన ఆపరేషన్ సింధూర్ ని మేము స్వాగతిస్తున్నాం మరియు సమర్థిస్తున్నామని గర్వంగా చెప్పారు అదేవిధంగా ఈ మొత్తం పథకాన్ని ఇద్దరు మహిళలు మహిళ అధికారులు ముందుండి నడపడం నిజంగా అభినందనీయమని అన్నారు అదేవిధంగా ఉగ్రవాదులు గాని ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న దేశాలు సైతం భయపడే విధంగా ఆపరేషన్ సింధూరర్ ని విజయవంతం చేసి ముగించాలని కోరారు, మరియు ఉగ్రవాదం అనేది ఏ దేశ అభివృద్ధికైనా, ప్రపంచ అభివృద్ధికైనా ఒక విఘాతం అనే విషయాన్ని ప్రపంచ దేశాలు గమనించి అందరూ భారత్తో కలిసి నడిచే ఈ ఉగ్రవాద సమస్యకు శాశ్వత ముగింపు పలకాలని కోరారు, అదేవిధంగా దేశ ప్రజలంతా భారత సైన్యానికి భారత సైనికులకు సంబంధించిన కుటుంబాలకు అండగా, మద్దతుగా నిలిచి భరోసానివ్వాలి అన్నారు, ఎవరైతే ఉగ్రవాదులు టూరిస్టులపై దాడి చేసి భారతదేశ ప్రజల మనోస్థైర్యాన్ని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారో , వారి కుట్రలు భగ్నమయ్యేలాగా వివిధ రంగాల్లో స్థిరపడినటువంటి ప్రముఖులు అంతా కూడా కాశ్మీర్ ని సందర్శించి ఉగ్రవాదులు చేసే ఉగ్రదాడులు భారత దేశాభివృద్ధిని, జమ్ము కాశ్మీర్ పర్యాటక రంగ అభివృద్ధిని, కాశ్మీర్ నీ సందర్శించే యాత్రికులను ఆపలేవు అనే విషయాన్ని తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్ , శివకృష్ణ, సంగెం సిరి, పూల అరవింద్ , అర్జున్ , అనీష్ , సోను, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
08-05-2025
7

# కర్రెగుట్టల్లో ఎన్‌కౌంటర్





బీజపూర్ : ఛత్తీస్‌గఢ్ లోని బీజపూర్ జిల్లా సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉద యం భద్రతా బలగాలు, మావోయిస్టుల మ ధ్య జరిగిన ఎదురెదురు కాల్పుల్లో 26 మం ది మావోయిస్టులు మృతి చెందారు. ఏప్రిల్ 21 నుంచి ప్రారంభించిన ఆపరేషన్ సం కల్ప్ పేరున భారీ ఎత్తున ఉ గ్రవాద నిర్మూలన చర్యలు చేపట్టడమైందని పోలీస్ అధికారి తెలియజేశారు. ఇప్పటివరకు 26 మృ తదేహాలను స్వాధీనం చేసుకోవడమైందని ఇంకా గాలింపు కొనసాగుతోందని చెప్పా రు. మృతులు ఏ క్యాడర్‌కు చెందిన వారో ఇంకా గుర్తించ వలసి ఉందని పేర్కొన్నారు. డిస్ట్రిక్ట్ రిజర్వుగార్డు (డిఆర్‌జీ), బస్తర్ ఫైట ర్స్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్), సిఎస్‌ఎఫ్ బలగాలకు చెందిన 24,000 మంది జవాన్లు సంయుక్తంగా ఈ భారీ ఆపరేషన్ లో పాల్గొన్నారు. దండకారణ్య స్పెషల్ జో న్ కమిటీ (డికెఎస్‌జెడ్‌సి) , మావోయిస్టుల తెలంగాణ రాష్ట్ర కమిటీలకు చెందిన బెటాలియన్ నెం.1 కు చెందిన సీనియర్ క్యాడ ర్స్ సమాచారం తెలియడంతో ఆపరేషన్ చే పట్టారు. కర్రెగుట్టల్లో ఏప్రిల్ 24న ముగ్గు రు మహిళా నక్సల్స్ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. పిఎల్‌జిఎ బెటాలియన్ నెం.1కు చెందిన వీరిపై రూ. 8 లక్షల వంతున నగ దు రివార్డు ఉంది. వీరి నుంచి భారీ ఎత్తున ఆయుధాలు, మందుగుండు, ఇతర పరికరాలు లభ్యమయ్యాయి. మే 5న ఇదే ప్రాం తంలో మహిళా నక్సలైట్ ఎన్‌కౌంటర్‌లో హతమైంది. ఇంకా అనేక మంది సీనియర్ మావోయిస్టు క్యాడర్లు ఈ ఆపరేషన్ సంక ల్ప్ లో మృతి చెందడం లేదా గాయపడడం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. కానీ వారి సహచరులు వారిని అడవుల్లోకి తీసుకుని పోయి ఉంటారని అంటున్నారు. వందలాది నక్సల్ స్థావరాలు , బంకర్లు ధ్వంసం అయ్యాయని భారీ ఎత్తున పేలుడు పదార్థాలు, డిటొనేటర్లు, మందులు, ఇతర పరికరాలు లభ్యమయ్యాయని పోలీస్ అధికారులు చెప్పారు. కోబ్రాకు చెందిన అధికారితోపాటు భద్రతా సిబ్బందికి చెందిన ఆరుగురు మందుపాతర్ల వల్ల గాయపడ్డారని, వీరంతా వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌తో ఇప్పటివరకు ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది 168 నక్సలైట్లు హతమయ్యారు.

# కేకేఆర్ ఖేల్ ఖతం.. చెన్నై చేతిలో ఓటమి

### ప్లేఆఫ్స్ ఆశలు ఆవిరి.. నూర్ అహ్మద్, బ్రెవిస్ విజృంభణ

**కోల్‌కతా :** ఐపీఎల్ ప్లేఆఫ్స్ రేసు మరింత రసవత్తరంగా మారింది. మ్యాచ్ మ్యాచ్‌కు సమీకరణాలు మారుతూనే ఉన్నాయి. గెలిస్తే గానీ రేసులో నిలువలేని పరిస్థితుల్లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) సత్తాచాటడంలో విఫలమైంది. ఫలితంగా ప్లేఆఫ్స్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. సొంత ఇలాఖాలో బుధవారం జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్‌పై చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) 2 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. ఇప్పటికే రేసు నుంచి నిష్క్రమించిన సీఎస్‌కే వెళుతూ..వెళుతూ కోల్‌కతా అవకాశాలకు ఘోరంగా గండికొట్టింది. ఆడుతున్నది చెన్నై చెపాక్‌లోనా అన్నట్లు ఈడెన్ గార్డెన్స్ పసుపు రంగు జెర్సీలతో కొత్త రంగు పులుముకున్నది. లీగ్‌లో ఇప్పటి వరకు 12 మ్యాచ్‌లాడిన కేకేఆర్ ఐదింటిలో గెలిచి, ఆరింటిలో ఓడి ప్రస్తుతం 6వ స్థానంలో కొనసాగుతున్నది. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా..మిగతా జట్ల గెలుపు, ఓటములపై కేకేఆర్ ప్లేఆఫ్స్ అవకాశాలు ఆధారపడి ఉంటాయి. ఇక చెన్నై విషయానికొస్తే 2018 తర్వాత 180కి పైగా పరుగుల లక్ష్యాన్ని తొలిసారి ఛేదించిన చెన్నై%ొ%ఈ సీజన్‌లో మూడో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. మ్యాచ్ విషయానికొస్తే తొలుత నూర్ అహ్మద్(4/31) ధాటికి కోల్‌కతా 20 ఓవర్లలో 179/6 స్కోరు చేసింది. కెప్టెన్ రహానే(33 బంతుల్లో 48, 4ఫోర్లు, 2సిక్స్‌లు), రస్సెల్(21 బంతుల్లో 38, 4ఫోర్లు, 3సిక్స్‌లు), మనీశ్‌పాండే(36 నాటౌట్) రాణించారు. ఆ తర్వాత ఛేదనకు దిగిన చెన్నై 19.4 ఓవర్లలో 183/8 స్కోరు చేసింది. బ్రెవిస్(25 బంతుల్లో 52, 4ఫోర్లు, 4సిక్స్‌లు) సుడిగాలి అర్ధసెంచరీతో చెలరేగగా, శివమ్ దూబే(45) విలువ చాటుకున్నాడు. వైభవ్ అరోరా(3/48)మూడు వికెట్లు తీయగా, రానా(2/43), వరుణ్(2/18) రెండేసి వికెట్లు ఖాతాలో వేసుకున్నారు.

నూర్ కమాల్ : టాస్ గెలిచిన కోల్‌కతా..బ్యాటింగ్ ఎంచుకుంది. సొంతగడ్డపై పడుతూ లేస్తూ సాగుతున్న కేకేఆర్‌కు మెరుగైన శుభారంభం దక్కలేదు. రెహ్మానుల్లా గుర్బాజ్(11) మరోమారు విఫలం కాగా, సునీల్ నరైన్(26), రహానే(48) ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. వీరిద్దరు కలిసి చెన్నై బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ బౌండరీలతో ఆకట్టుకున్నారు. అశ్విన్ వేసిన ఐదో ఓవర్‌లో నరైన్ రెండు ఫోర్లకు తోడు సిక్స్‌తో చెలరేగడంతో 14 పరుగులు వచ్చాయి. మరో ఎండ్‌లో కంబోజ్‌ను లక్ష్యంగా చేసుకుంటూ రహానే 6, 4 కొట్టడంతో పవర్‌ప్లే ముగిసే సరికి కేకేఆర్ 67/1 స్కోరు చేసింది. అయితే స్పిన్నర్ నూర్ అహ్మద్ రంగప్రవేశంతో సీన్ పూర్తిగా మారిపోయింది. ఇన్నింగ్స్ 8వ ఓవర్‌లో నూర్ అహ్మద్..నరైన్‌తో పాటు రఘువంశీ(1)ని ఔట్ చేసి కోల్‌కతాను కష్టాల్లోకి నెట్టాడు. ఇక్కణ్నుంచి కోల్‌కతా ఇన్నింగ్స్ నెమ్మదించింది. ఇదే అదునుగా రహానే కూడా ఔట్ కావడంతో కోల్‌కతాను మరింత దెబ్బతీసింది. రస్సెల్..తనదైన శైలిలో బ్యాటు ఝులిపించడంతో మళ్లీ గాడిలో పడింది. ఇక ఫర్వాలేదనుకుంటున్న తరుణంలో నూర్ అహ్మద్..రస్సెల్‌ను ఔట్ చేసి చెన్నై శిబిరంలో ఆనందం నింపాడు. భారీ షాట్లు ఆడుతాడనుకున్న రింకూసింగ్(9) కూడా నూర్‌కు వికెట్ ఇచ్చుకున్నాడు.

### రామానుజ చిన జీయర్ స్వామి ఆధ్వర్యంలో..

# శ్రీ భూనీలా సమేత వరదరాజ స్వామి ఆలయ పున ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట మహోత్సవం

### కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్, రాజేశ్వర్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి వారి ఆశీస్సులతో వారి స్వహస్తాలమీదుగా సిద్దిపేట జిల్లా, వరదరాజపురము లోని శ్రీ భూనీలా సమేత వరదరాజ స్వామి ఆలయ పున ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట , యంత్ర ప్రతిష్ట, తిరుపతి సమిత్యోత ఆధ్యాత్మిక దేవరాజ స్వామి ఉత్సవములో భాగంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, పాల్గొన్నారు, పున ప్రతిష్ట అనంతరం ఈటల రాజేందర్ ఆహ్వానం మేరకు రామానుజ చిన జీయర్ స్వామి వారు రాజేందర్ స్వగృహానికి విచ్చేశారు, వారికి సన్నాయి మేళ తాళాలతో పూర్ణకుంభ స్వాగతం ఈటల కుటుంబ సభ్యులు పలికారు, అనంతరం చిన జీయర్ స్వామి వారు రాజేందర్ కుటుంబ సభ్యులతో పాటు వడ్డేపల్లి రాజేశ్వరరావు, పార్టీ కార్యకర్తలను తదితరులను సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అందరిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు ప్రసాదించారు. శ్రీ భూనీలా సమేత వరదరాజ స్వామి వారి మరియు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి వారి దర్శన భాగ్యం కలిగినందుకు నా అదృష్టంగా భావిస్తూ ఈ అవకాశం కల్పించిన మా అన్న ఈటెల రాజేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు.

# రైతులకే చోటు లేని రైతు బజార్

(మొదటి పేజీ తరువాయి)..



ఈ మేరకు ఆయా రైతు బజార్ ఎస్టేట్ అధికారులు రైతుబజార్ లలో కలిగి ఉన్న ధరల పట్టిక పై మధ్య దళారుల ఇష్టానుసారం నిర్ణయించుకుంటూ వినియోగదారులకు నిండా ముంచుతున్నారన్న ఆరోపణలు కోక కోల్లాలు... అంతేగాక భువనగిరి రైతు బజార్ వెనుక భాగంలో కలిగి ఉన్న దారి గుండా భారీ వాహనాలలో హోల్ సెల్ వ్యాపారస్తులు హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల లో కలిగి ఉన్న మార్కెట్ల నుండి కొనుగోలు చేసిన కూరగాయలను తీసుకొస్తున్న దళారులు దిగుమతి చేస్తుంటారు. రైతు బజార్లో ఉన్న మధ్య దళారులతో కుమ్మక్కై ప్రగతిశీల రైతులతో కూడిన కమిటీతో చర్చించకుండా, బోయిన్ పల్లి, హైదరాబాద్ రైతు బజార్ల నుండి కొనుగోలు చేసిన సరుకులను అధికారులు నిర్ణయించిన ధరలను ధరలసూచికపట్టిపై ఎక్కించిన అనంతరం క్రయ విక్రయాలను నిర్వహించాల్సి ఉంటుంది. కానీ వానికి రైతు బజార్లో దళారులు నిర్ణయించిన అధిక ధరలతో వినియోగదారులు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అంతేగాక రాజకీయ ముసుగులో కూరగాయల మాఫియా కొనసాగుతుంది. రైతు బజార్లలో కూరగాయలు, ఆకుకూరలు విక్రయించే ప్రతి రైతుల ఫోటోలతో కూడిన గుర్తింపు కార్డులను వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు జారీ చేయాల్సి ఉంటుంది. హోల్ సేల్ వ్యాపారస్తులు దిగుమతి చేస్తున్న టమాట, ఆలుగడ్డ, పచ్చిమిరపకాయలు, వంకాయలు, బెండకాయ, గోక రకాయ, క్యారెట్,కీరా, కాకరకాయలు ఇతర కూరగాయలను హార్టికల్చర్ అధికారులు నిశితంగా పరిశీలించిన అనంతరం రిటైల్ వ్యాపారస్తులు వినియోగదారులకు వికయించాలి. రైతు బజార్ లో దిగుమతి అవుతున్న ప్రతి సరుకు నాణ్యత ప్రమాణాలను హార్టికల్చర్ అధికారులు నిశితంగా పరిశీలించాల్సి ఉంటుంది. అంతేగాక రాజకీయ పలుకుబడితో భువనగిరి రైతు బజార్ లో దుకాణాలను పొందిన నకిలీ రైతులను గుర్తించి, హైదరాబాద్ లో కొనుగోలు చేసిన కూరగాయలను దిగుమతి చేస్తున్న మధ్య దళాలను గుర్తించి వారిపై విచారణ చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.



# పహల్గామ్ బాధిత మహిళల ప్రతీకారానికి చిహ్నామే ఆపరేషన్ సింధుర్..

### సింధూర్ విజయవంతంగా నిర్వహించిన ఇండియన్ ఆర్మీకి జోహార్లు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయులను ఉగ్రవాదులు అతి కిరాతకంగా చంపిన విషయం విదితమే. ఈ దాడిలో కేవలం పురుషులను మాత్రమే చంపి మహిళలకు వారి పసుపుకుంకుమలు దూరం చేసారు. ఈ బాధిత కుటుంబాలకు న్యాయం చేసేందుకు రంగంలోకి దిగిన భారత సైన్యం వారి నుదిటిన ఏ సింధూరాన్నైతే చెరిపేశారని ఉగ్రవాదులు విర్రవీగారో వారి మనుగడనే లేకుండా 'ఆపరేషన్ సింధూర్' పేరుతో భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై మెరుపు దాడులు చేసి విజయవంతంగా ధ్వంసం చేసిన సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తాలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ఆధ్వర్యంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ నాయకులతో కలిసి భారత్ మాతాకి జై, పాకిస్తాన్ డౌన్ డౌన్ నినాదాలతో టపాసులు కాల్చి సంబురాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్, మాట్లాడుతూ ఉగ్రవాదుల కవ్వింపు చర్యలకు చూస్తూ ఊరుకున్నాం, దాడులు చేస్తున్నా సహించాం.. కానీ కళ్లెదుటే కట్టుకున్న వాళ్లను కాల్చేసి దిక్కున్నచోట చెప్పుకోమంటే ఎలా ఊరుకుంటాం..ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన ప్రతీ మహిళ ప్రతీకారానికి చిహ్నంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన ఇండియన్ ఆర్మీకి జోహార్లు అని అన్నారు. ఉగ్రవాదుల పేహల్గామ్ దాడికి కౌంటర్గా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధుర్ విజయవంతం అయిన సందర్భంగా ఆల్విన్ కాలనీ లో పెద్ద ఎత్తున సంబరాలు చేపట్టాం అని తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మైనారిటీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రమశక్తి అవార్డు గ్రహీత నరేందర్‌కు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో జరిగిన మేడే వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక శ్రమశక్తి అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు మీదుగా స్వీకరించిన ఏరియాలోని కేకే 5 గనిలో అసిస్టెంట్ చైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న రాంశెట్టి నరేందర్ ను బుధవారం ఏరియా సర్వే అధికారి బి దేశాయ్ సర్వే డిజిఎం శాలువాతో ఘనంగా ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియాకు శ్రమశక్తి అవార్డు రావడం అత్యంత గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఓ జి వెంకటేశ్వరరావు, సర్వేయర్ వి నరేష్, ఏ సురేష్, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

# బాలానగర్‌లో సైరన్ మోగించి మాక్ డ్రిల్

### నిర్వహించిన డిసిపీ సురేష్ కుమార్..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లోని నర్సాపూర్ చౌరస్తా లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు, బాలానగర్ డిసిపీ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో సైరన్ మోగించి, మాక్ డ్రిల్ నిర్వహించారు. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్త లపై ఆపరేషన్ అబ్యాస్ పేరుతో డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు, ప్రజల కు అవగాహన కల్పించారు. సైరన్ మొగగానే ప్రజలంతా భహిరంగప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సమాచారం కోసం టివి, రేడియో, ప్రభుత్వం యాప్ లను వినియోగించు కోవాలని, అధికారులు తెలిపారు.. అత్యవసర సమయాలలో ప్రజలు ఎలా స్పందించాలో ఈ మాక్ డ్రిల్ ద్వారా తెలియజేశామని డిసిపీ సురేష్ కుమార్ తెలిపారు. విపత్కర పరిస్థితులలో ఆత్మ రక్షణ చేసుకుంటూ, ఆపదలో ఉన్న వారిని ఎలా కాపాడాలో, ప్రజల కు అవగాహన కల్పించారు..

# హైదరాబాద్‌లో మెగా జాబ్ మేళా

తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలను అందించేందుకు హైదరాబాద్‌లో నిర్వహించిన జాబ్ మేళా ఒక విశిష్ట వేదికగా నిలుస్తుందని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి తెలిపారు. బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఉన్న ఖాజా మాన్షన్ ఫంక్షన్ హాల్‌లో డెక్కన్ బ్లాస్టర్ మన్నన్ ఖాన్, బ్లిస్ బర్గ్ ఫ్యూచర్ ఆఫ్ హోప్ సంస్థలు సంయుక్తంగా జాబ్ మేళా నిర్వహించాయి. ఈ జాబ్‌మేళాను ముఖ్య అతిథిలుగా విచ్చేసిన దుండ్ర కుమారస్వామి, డాక్టర్ వినయ్ సరికొండ ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో 100కు పైగా ప్రతిష్ఠాత్మక కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలను అందించాయి. ఫార్మా, ఆరోగ్యం, ఐటీ, విద్య, బ్యాంకింగ్ వంటి వివిధ రంగాల్లో విభిన్న హోదాలలో ఉద్యోగాలు ఉన్నాయి. విశేషంగా కొన్ని కంపెనీలు 'వర్క్ ఫ్రమ్ హోమ్' అవకాశాలను కూడా కల్పించాయి. ఈ సందర్భంగా దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ అర్హత కలిగిన యువతీ యువకులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. ఈ జాబ్ మేళా యువతకు ప్రోత్సాహాన్ని, ఉత్తేజాన్ని అందించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దే స్ఫూర్తిదాయక వేదికగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. జాబ్ మేళా సందర్భంగా బ్లిస్ బర్గ్ ఫ్యూచర్ ఆఫ్ హోప్, సిగ్మా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంప్‌లో ప్రముఖ వైద్యులు ఉచిత వైద్య పరీక్షలు, ఆరోగ్య సలహాలు అందించారు.